ChimataMusic.com

# నయనాలు మాటాడెనా??

**చిత్రం: మా వూళ్ళో మహాశివుడు (1979)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

నయనాలు మాటాడెనా??

నయనాలు మాటాడెనా??

నీ ప్రియభావనలు తెలుప పెదవులు తడబడగ!!

నయనాలు మాటాడెనా??

నయనాలు మాటాడెనా??

నీ ప్రియభావనలు తెలుప పెదవులు తడబడగ!!

నయనాలు మాటాడెనా??

**చరణం 1:**

కోవెలలోని దేవత తానే ఈవనిలోనే సాగెనా??

పున్నమినాటి వెన్నెల తానే, కన్నెపడుచుగా మారెనా??

చిత్రములోని చెలువము తానే..

చిత్రములోని చెలువము తానే..

కమల వదనయై కదలాడెనా!!

నయనాలు మాటాడెనా?? నయనాలు మాటాడెనా??

నీ ప్రియభావనలు తెలుప పెదవులు తడబడగ!!

నయనాలు మాటాడెనా??

**<u>చరణం 2:</u>**

దేవుడు ఎదురై నిలిచిన వేళ.. మనసు మాలికగా మారునులే..

మోహన మురళి పిలిచిన వేళ.. యమున రమణియై పొంగునులే..

రవి కిరణాలే సోకిన వేళ..

రవి కిరణాలే సోకిన వేళ..

కమల హృదయమే విరియునులే..

నయనాలు మాటాడెనా?? నయనాలు మాటాడెనా??

నీ ప్రియభావనలు తెలుప పెదవులు తడబడగ!!

నయనాలు మాటాడెనా.. ఆ ఆ అ ఆ.. నయనాలు మాటాడెనా??